ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 29.0
కనిష్ఠం 23.8

ANDHRAJYOTHY



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	588.40 (307.2834)	1,62,968	1,62,968
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.30 (4.02)	4,732.95	6,019.48
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.9152 (44.0839)	87,314	1,37,548

చికెన్ ధరలు | లైవ్ : రూ.152 | డ్రెస్ : రూ.230 | స్కిన్‌లెస్ : రూ.260




వీరులారా.. వందనం

- సాయుధ పోరుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అడ్డా

నిజాం ప్రభువు ఏలుబడిలో రజాకార్ల నిరంకుశత్వాన్ని ఎదిరించి సాగించిన మహోధృత పోరాటంలో ఉమ్మడి జిల్లా ది కీలక పాత్ర. మట్టి మనుషులు ఉద్యమ దివిటీలై.. సామాన్యులే సారథులై నడిపించిన సంగ్రామం.. మహిళలతో సైతం బందూకు పట్టించిన తెలంగాణ సాయుధ పోరాటం.. ఈ పోరులో ఎందరో అసువులుబాశారు. విమోచనం.. విద్రోహం.. విలీనం.. ఎవరే పేరుతో పిలిచినా తెలంగాణ సమాజానికి స్వేచ్ఛావాయువులను అందించిన ఈ పోరాట ఆనవాళ్లు ఉమ్మడి జిల్లాలో నేటికీ సజీవంగానే ఉన్నాయి.

6







సీఎంఆర్ 79శాతం పూర్తి

- 2.22లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి 1.18లక్షల మెట్రిక్‌టన్నుల బియ్యం రాక
- ఈ నెల 12తో ముగిసిన గడువు
- కొంతమంది మిల్లర్ల వద్ద ఇంకా పెండింగ్‌లోనే
- నవంబరు 12వరకు గడువు పెంచిన ఎఫ్‌సీఐ
- ఈ లోగా అప్పగించకుంటే చర్యలే!

వానాకాలంలో పండించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎఫ్‌సీఐకి పూర్తి స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మిల్లర్ల నుంచి సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) అప్పగింత ఆలస్యం కావడంపై దృష్టి కేంద్రీకరించింది. సీఎంఆర్ రాకలో జాప్యాన్ని నివారించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సీఎంఆర్ 100శాతం ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉంది.

(ఆంధ్రజ్యోతి,యాదాద్రి)

జిల్లాలో కొంతమంది మిల్లర్లు సీఎంఆర్‌ను పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి అప్పగించలేదు. ఈ నేపథ్యంలో సీఎంఆర్ వేగవంతం చేయాలని ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈమేరకు అన్ని జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. వానాకాలం, యాసంగి సీజన్‌లో సేకరించిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐకి సకాలంలో అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం వానాకాలంలో రైతుల వద్ద సేకరించిన ధాన్యాన్ని జిల్లాల్లోని మిల్లర్లకు రవాణా చేసి, మిల్లింగ్ అనంతరం సీఎంఆర్‌ను జిల్లాలో ప్రజాపంపిణీకి వినియోగిస్తారు.

2.22లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

వానాకాలంలో మొత్తం 2,22,444మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అధికారులు సేకరించారు. ఈ ధాన్యాన్ని జిల్లాలోని 48 రైస్ మిల్లులకు కేటాయించారు. మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని వారు మరాడించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 68శాతం, కస్టం మిల్లింగ్ రైస్‌కు 67శాతం చొప్పున బియ్యం అప్పగించాలి. అయితే వానాకాలంలో మిల్లర్లకు కేటాయించిన సీఎంఆర్ బియ్యం గడువు ఈ నెల 12తో ముగిసింది. అయితే ప్రభుత్వం నవంబరు 12 వరకు మరోసారి గడువు పెంచింది. అయితే గడువు పెంచుతున్నా మిల్లర్లలో మార్పు రావడంలేదు. బియ్యం చెల్లించాల్సిన గడువు ముగుస్తున్నప్పటికీ పట్టనట్టు మిల్లర్లు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో వానాకాలంలో పౌరసరఫరాలశాఖ ద్వారా మిల్లర్లకు పంపిణీ చేసిన బియ్యం ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఎంఆర్‌పై దృష్టి కేంద్రీకరించి, వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో ఇప్పటివరకు సీఎంఆర్ 79శాతం మేర మిల్లర్లు అప్పగించారు. జిల్లాలో 2,22,444మెట్రిక్ టన్నుల ధాన్యానికి ఇప్పటివరకు 1,18,799మెట్రిక్‌టన్నుల బియ్యం తిరిగి వచ్చింది. మిగతా 31,913మెట్రిక్ టన్నుల వరకు మిలర్లు అప్పగించాల్సి ఉంది. సీఎంఆర్ ఆలస్యం కావడంతో ఎఫ్‌సీఐ మరోసారి ఈ సంవత్సరం నవంబరు 12వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని 11 రైస్‌మిల్లులు ఇప్పటికే 100శాతం సీఎంఆర్ అప్పగించగా, మరో 22 రైస్ మిల్లులు 75నుంచి 90శాతం వరకు

- మిగతా 8వ పేజీలో...

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

మోటకొండూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు విద్యార్థులు క్రీడాల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-17, 14 బాలబాలికల ఖో-ఖో క్రీడలను జిల్లా విద్యాశాఖాధికారి కే.సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. క్రీడారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కేతిరెడ్డి రఘురాంరెడ్డి, ఎస్‌ఐ డి.అశోక్, జిల్లా క్రీడల అధికారి ధనంజనేయులు, తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీవో ఇందిర, కృష్ణమూర్తి, బాలగంగాధరరెడ్డి, అనంతుల ఉమారెడ్డి, లోకేష్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

ఆలేరు అభివృద్ధే నా ధ్యేయం

(ఆంధ్రజ్యోతి, రాజాపేట): ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం రాజాపేట మండలంలోని నెమిల, దూదివెంకటాపూర్, కుర్రారం, నర్సాపూర్, బేగంపేట, సింగారం, రఘునాథపూర్, బసంతాపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌గౌడ్, చిల్వేరు బాలరాజు, బుడిగె పెంటయ్య గౌడ్, విఠల్‌నాయక్, రాంజీనాయక్, సుమలత, ఇంజ నరేశ్, రాజిరెడ్డి, సత్యనారాయణ, కనుకరాజు, బాలయ్య, యాదేశ్, అయిలయ్య, వెంకటేశ్, శ్రవణ్, నెమిల కేదారి, బక్కయ్య, భిక్షపతి, రేగు సిద్దులు, బాల్ద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దండుమల్కాపురం టెక్స్‌టైల్ పార్క్

టీజీఐఐసీ ఆధీనంలోకి

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రెండు దశాబ్దాలుగా ఆదరణకు నోచని టెక్స్‌టైల్ పార్క్
- ఇండస్ట్రియల్ పార్క్ తరహాలో అభివృద్ధిచెందే అవకాశం

7

ఆక్రమణల తొలగింపునకు రెండు రోజులే అవకాశం

- విస్మరిస్తే 19నుంచి పోలీసుల సాయంతో తొలగింపు
- జిల్లా కేంద్రంలో తొమ్మిది ప్రాంతాల గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణ, నియంత్రణ లక్ష్యంగా అధికారులు కార్యాచరణ ప్రారంభించారు. సుమారు రూ.30కోట్ల వ్యయంతో పట్టణ ప్రధాన రహదారి 100 ఫీట్ల విస్తరణ పనులు చేపట్టినా ఆక్రమణలతో ఉపయోగం లేకుండా పోయింది. అదేవిధంగా జగదేవ్‌పూర్ రోడ్డు నుంచి నల్లగొండ చౌరస్తా వరకు 161-ఏఏ జాతీయ రహదారి పరిధిలో, మిగతా పట్టణ రహదారులన్నీ ఆర్‌అండ్‌బీ నియంత్రణలో ఉన్నా రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యం అయ్యాయి. దీనికి రహదారుల వెంట ఆక్రమణలే ప్రధాన కారణమని తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పలు శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

18లోపు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి

పట్టణ ప్రధాన రహదారులు, చౌరస్తాల వద్ద ఆక్రమణలను, వీధి వ్యాపారాలను 18వ తేదీలోపు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి గడువు ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో వీధి వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో వీధి వ్యాపారాలు, ఆక్రమణ లు, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తొమ్మిది ప్రదేశాలను గుర్తించామని, ఆక్రమణలను స్వచ్ఛందంగా ఈ నెల 18వ తేదీ సాయంత్రం వరకు తొలగించుకోవాలని లేనిపక్షంలో 19వ తేదీ నుంచి పోలీసుల సాయంతో తొలగిస్తామని స్పష్టం చేశారు. అలాగే చౌరస్తాల వద్ద తాత్కాలిక, శాశ్వత ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో రాజీ ఉండబోదని పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధికి, ప్రమాదాలనివారణకు అందరూ సహకరించాలని కోరారు. పట్టణ ప్రధాన రహదారి ఫుట్‌పాత్ పాదచారులకు ఉద్దేశించినదని, పార్కింగ్ లైన్‌లో వాహనాలను మాత్రమే పార్కింగ్ చేయాలని, వీధి వ్యాపారాలకు అనుమతులు లేవని పేర్కొన్నారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ జి.రామలింగం, ట్రాఫిక్ సీఐ మధు, మునిసిపల్ మేనేజర్ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్తించిన ప్రదేశాలివే..

- అధికారులు గుర్తించిన ఆక్రమణలు, ఇష్టానుసారం పార్కింగ్, వీధి వ్యాపారాలతో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న తొమ్మిది ప్రాంతాలు ఇలా ఉన్నాయి.
- హౌసింగ్‌బోర్డు కాలనీ ఎదురుగా సితార వైన్స్ సమీపంలో
- హైదరాబాద్ చౌరస్తా
- జగదేవ్‌పూర్ చౌరస్తా నుంచి ఆ రోడ్డులోని ఆర్‌వోబీ వరకు
- రైతుబజారు ముందు, బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా
- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా
- వినాయక చౌరస్తా.
- కొత్త బస్టాండ్ ఎదురుగా నల్లగొండ రోడ్డు వెంట
- గాంధీపార్క్ ఎదుట
- పాతబస్టాండ్, అక్కడి కూరగాయల మార్కెట్

బోధనా సామగ్రితో పాఠ్యాంశాలు బోధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరిటౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉపాధ్యాయుడు స్వయంగా రూపొందించిన ప్రదర్శనలతోనే పాఠ్యాంశాలను బోధించాలని కలెక్టర్ ఎం.హనుమంతరావు అన్నారు. మంగళవారం భువనగిరిలో టీచింగ్ లెర్నింగ్ మే ళా (టీఎల్‌ఎం)ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠ్యాంశాలను సంబంధిత ప్రదర్శనలతో బోధిస్తే విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యం పెరుగుతుంద ని, ఉత్సాహంగా తరగతులకు హాజరవుతారన్నారు. అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డీఈవో సత్యనారాయణ మాట్లాడుతూ టీఎల్‌ఎంలో ప్రదర్శించిన అంశా లు జిల్లా ఉపాధ్యాయుల ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు. పాఠశాలలు దేవాలయాలతో సమానమని. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, విద్యార్థుల సంఖ్య పెంపునకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధి చూపాలన్నారు. రాష్ట్రస్థాయి టీఎల్‌ఎంకు జిల్లానుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయులు అర్హత సాధించారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఎం.ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి జానీ అఫ్గాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టీఎల్‌ఎంకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు

ఇంగ్లీష్ విభాగం నుంచి ఎస్.నాగమణి (ఎంపీపీఎస్ పిలాయిపల్లి, పోచంపల్లి మండలం), ఎం.మమత(ఎంపీపీఎస్ జనగాం,సంస్థాన్‌నారాయణపురం మండలం), హెర్నిత (ఎంపీపీఎస్ తిమ్మాపూర్, భువనగిరి మండలం), ఎస్.రామయ్య (ఎంపీపీఎస్ ఆరెగూడెం, సంస్థాన్‌నారాయణపురం మండలం), సైన్స్ విభాగం నుంచి సీహెచ్.లక్ష్మీకుమార్ (ఎంపీపీఎస్ శారాజీపేట, ఆలేరు మండలం), డి.మంజుశ్రీ (ఎంపీపీఎస్ పంతంగి, చౌటుప్పల్ మండలం) గణితం నుంచి సీహెచ్.ఉదయ్‌కుమార్ (ఎస్‌జీటీ దూదివెంకటాపూర్, రాజాపేట మండలం), వి.శ్రీకాంత్ (ఎస్‌జీటీ మైలార్‌గూడెం తండా, యాదగిరిగుట్ట మండలం), ఉర్దూ నుంచి మీరజ్ ఫాతిమా (ఎంపీపీఎస్ రామన్నపేట).

మెనూ ప్రకారం అందించాలి

ఆలేరు రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టర్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గుండ్లగూడెంలో అంగన్‌వాడీకేంద్రాన్ని అనంతరం నిర్మాణంలోని ఇందిరమ్మ ఇంటిని తనిఖీ చేసి మాట్లాడారు. నిబంధనల ప్రకారం మెనూను అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ రోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంత మంది పిల్లలు వస్తున్నారనే అంశాలను రిజిస్టర్‌లో రికార్డు చేయాలన్నారు. గర్భిణులు ప్రతీనెల ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇళ్ల చుట్టూ నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

భూ నిర్వాసితులకు మార్కెట్ ధర చెల్లించాలి

- రైతులకు న్యాయం చేయాలి
- కలెక్టర్‌కు బాధిత రైతుల వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులు

భువనగిరి (కలెక్టరేట్), భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 930 ఏర్పాటుకు తీసుకుంటున్న తమ భూములకు బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని భూదాన్‌పోచంపల్లి, వలిగొండ మండలాలకు చెందిన పలువురు భూనిర్వాసిత రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. తమ భూములుపోవడంతో జరుగుతున్న నష్టాన్ని కలెక్టర్‌కు వివరించి మార్కెట్ ధర చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ జిల్లాలోని వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాలకు చెందిన సుమారు 15 గ్రామాల పరిధిలో 455ఎకరాలు కోల్పోతున్నామని, వీటికి బహిరంగ మార్కెట్‌లో ఎకరానికి రూ.కోటినుంచి రూ.మూడు కోట్లు పలుకుతుంటే రూ.24లక్షలు మాత్రమే పరిహారంగా ఇవ్వడం అన్యాయమన్నారు. రూ.50లక్షల నుంచి రూ.60లక్షల చొప్పున చెల్లించాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయమే జీవనాధారమైన తాము భూములు కోల్పోవడంతో ఉపాధిలేక వలస వెళ్లాల్సిన పరిస్థితులు వస్తాయన్నారు. భూసేకరణలో తీసుకున్న వాటికి ఇచ్చే నష్ట పరిహారంపై మరోసారి పునఃపరిశీలనచేసి తమకు న్యాయం చేయాలన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, కళ్లెం రాఘవరెడ్డి, పాక మల్లేష్ యాదవ్, సామ మధుసూధన్ రెడ్డి, మలిగ రవీందర్, గూడూరు బుచ్చిరెడ్డి, కంటె లింగస్వామి, బాణాల ఎల్లారెడ్డి, తోట శ్రీనివాస్, వారాల శేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రాజాపేట మండల కేంద్రంలో పాలశీతలీకరణ కేంద్రానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేసిన పాడి రైతులు

పాల బిల్లులు

చెల్లించాలి

తాళం వేసి నిరసన తెలిపిన పాడి రైతులు

రాజాపేట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం రాజాపేట మండలకేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రానికి రైతులు తాళంవేసి నిరసన వ్యక్తంచేశారు. మూడు నెలలుగా బిల్లులు రావడం లేదని, ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాడి రైతులు పాల్గొన్నారు.

నిజాం, దొరల భావజాలం బతికే ఉంది

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

భువనగిరి టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు విముక్తి లభించి 77 ఏళ్లు గడుస్తున్నా.., అధికారికంగా జాతీయ జెండాకు సెల్యూట్ చేయలేని దుస్థితి పాలకులదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం భువనగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజాం, దొరల భావజాలం నుంచి ఓటు బ్యాంక్ రాజకీయాలతో పాలకులు విముక్తి పొందకపోవడమే నేటి హీనస్థితికి కారణమన్నారు. కాంగ్రెస్ ఆత్మ గౌరవం లేని పార్టీ అయితే, బీఆర్ఎస్ అవినీతికి చిరునామా అని అన్నారు. రజాకార్ ఖాసీం రిజ్వీ స్థాపించిన ఎంఐఎం నేడు ఒవైసీ కుటుంబ కనుసన్నల్లో దేశంలో అశాంతిని ప్రేరేపిస్తుందని ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రభుత్వం కొలువుదీరాకే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 17న తెలంగాణ విమోజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కొత్త కొత్త పేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు. ప్రధాని మోదీ పుట్టినరోజు సెప్టెంబరు 17 నుంచి మహాత్మాగాంధీ జయంతి అక్టోబరు రెండు వరకు బీజేపీ సేవాపక్షం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు, బీబీనగర్ ఎయిమ్స్‌లో అన్నదానం, 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల అనంతరం తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరడం, గోల్కొండకోట, భువనగిరి ఖిల్లాపై కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులను పరిశీలించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, పాశం భాస్కర్, నాయకులు పోతంశెట్టి రవీందర్, కర్నాటి ధనుంజయ్య, చందా మహేందర్‌గుప్తా, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, జెన్నపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, రత్నపురం బలరాం, మాయ దశరథ, డీఎల్ఎన్ గౌడ్, సురవి శ్రీనివాస్‌గౌడ్, ఒంగేటి విజయభాస్కర్‌రెడ్డి, కోళ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వీరులారా వందనం

» తెలంగాణ సాయుధ పోరాటానికి అడ్డాగా నిలిచిన ఉమ్మడి నల్లగొండ జిల్లా » అమరుల స్మృతిగా గ్రామాల్లో స్థూపాలు

తిరగబడిన గుండ్రాంపల్లి

రజాకార్ల నిరంకుశత్వాన్ని ఎదిరించి సాగించిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం. సామాన్యులే సారథులై నడిపించిన సంగ్రామం. నిర్బంధాలను లెక్కచేయకుండా ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన వీరులు ఎందరో. సాయుధ పోరాటానికి నాంది పలికిన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆ ఆనవాళ్లు నేటికీ ఉన్నాయి. అమరుల త్యాగనిరతికి సాక్షిగా నిలిపిన స్థూపాలెన్నో. ఓ కవి చెప్పినట్లు ప్రతీ గ్రామంలో 'తొవ్వా పువ్వుల తీరుఅమరులుంటారు'.

- (ఆంధ్రజ్యోతి-చిట్యాలరూరల్)




దేశానికి 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దాటాక స్వాతంత్రం వచ్చినా తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనే కొనసాగింది. వారి అనుచరుల ఆగడాలు మితిమీరిపోయాయి. వారి కబంధ హస్తాల నుంచి బయటపడేందుకు ఎదురొడ్డి తరిమికొట్టిన చరిత్ర నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామస్థులది. సూర్యాపేట తాలుకా వర్ధమానుకోటకు చెందిన సయ్యద్ మగ్బూల్ నిజాంసైన్యంలో పనిచేస్తున్న సమయంలో భార్య మృతితో ముగ్గురుపిల్లలతో గుండ్రాంపల్లికి వచ్చి స్థిరపడ్డాడు. ఏపూర్ గ్రామంలో గుమ్మి బక్కారెడ్డి వద్ద పనిచేసిన కొంతకాలానికి మజ్లిస్ ఇత్తైహదుల్ ముసల్మాన్ అనే సంస్థలో చేరి దళ నాయకుడిగా మారాడు. తన దళ సభ్యులతో కలిసి చుట్టుపక్కల గ్రామాల్లో దోపిడీలు, దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడేవాడు. ఈ క్రమంలో అతడికి అడ్డు వచ్చిన వారిని హతమార్చేవాడు. మగ్బూల్ తన నివాసాన్ని నిర్మించుకునేందుకు తీసిన బునాదిలో ఇద్దరు నిండు గర్భిణులను చంపి పూడ్చిపెట్టాడు. అదేవిధంగా ప్రజలను, కమ్యూనిస్టు దళ సభ్యులను, గుర్తుతెలియని వందలాది మందిని నిర్దాక్షిణ్యంగా చంపి మసీదు సమీపంలోని చేదుడు బావిలో పడేసేవాడు. అతడి చర్యలకు చిన్నకాపర్తికి చెందిన దొర పాశం పుల్లారెడ్డితో పాటు మరికొందరు సహకరించేవారు. దీంతో రెండు కమ్యూనిస్టు దళాలు పుల్లారెడ్డి ఆచూకీ తెలుసుకుని వెళ్లి తలనరికి రజాకార్ల దళం బలితీసుకున్న కొంపెల్లి గ్రామంలోని పోరాటయోధుడు వీరమళ్ల వెంకన్న సమాధి వద్ద ఖననం చేసింది. మగ్బూల్‌ను మట్టుపెట్టాలనే లక్ష్యంతో కోదండ రామిరెడ్డి దళం వెంకటరామారావు నాయకత్వంలో 1948 జూన్ 19న మగ్బూల్ నివాసం మీద దాడి చేసి చాలామంది రజాకార్లను చంపేసింది. ఈ దాడి సమయంలోనే మగ్బూల్ పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు అతడి నివాసానికి నిప్పంటించారు. అదే క్రమంలో మగ్బూల్‌కు సహకరించిన వెలిమినేడుకు చెందిన గడ్డం రామయ్య, సప్పిడి రామయ్యలను హతమార్చారు.

అమరుల స్థూపం

మగ్బూల్ చేతిలో హతమై చేదుడుబావిలో పడవేయబడిన 26 మందిని గుర్తించారు. ఆ బావిపైనే 1993 జూన్ 4వ అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. 2010లో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా స్థూపాన్ని తొలగించబడగా రహదారి పక్కన ఏపూర్ గ్రామానికి వెళ్లే దారిలో మరో స్మారకస్థూపాన్ని నిర్మించారు.

నమస్కారం పెట్టలేదని కొట్టారు



మగ్బూల్ ఇంటి ముందు వెళ్తే నమస్కారం పెట్టకుంటే సిబ్బంది చెంపలపై కొట్టారు. ఐదేళ్ల వయసులో ఒకసారి తెలియక నమస్కారం పెట్టలేదు. మగ్బూల్ పిలిచి నమస్కారం ఎందుకు పెట్టలేదని కొట్టారు. పెద్దలయినా, చిన్నవారైనా సరే ఆయన ఇంటి ముందు నుంచి వెళ్లేందుకు భయపడేవారం. అతడు ఎంతోమందిని కొట్టి చంపి బావిలో వేసేవాడు. ఎదురుదాడులు మొదలయ్యాయని తెలిసి పరారయ్యాడు.

- నమ్ముల బుచ్చయ్య, గుండ్రాంపల్లి

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

మోత్కూరులో నిజాం కాలం నుంచే పోలీస్‌స్టేషన్ ఉంది. ఎస్ఐ గడ్డం అమీన్ దొరలకు, రజాకార్లకు ఏజెంటుగా ఉంటూ అందరినీ హింసించేవాడు. అతడి అరాచకాలపై కాచం కృష్ణమూర్తి, కట్కూరు రామచంద్రారెడ్డి, దూదిపాల చిన్నసత్తిరెడ్డి, కూరెల్ల సంజీవరెడ్డి తదితరులు చైతన్యం రగిలించారు. అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట దళాలు ఏర్పడ్డాయి. మోత్కూరు మండలం కొండగడప దేశ్‌ముఖ్ గడిపై దాడి విషయం తెలుసుకున్న దేశ్‌ముఖ్ ముందుగానే హైదరాబాద్ వెళ్లిపోయాడు. 1947లో సింగారం రజయ్య, గాదె రాజు నల్లగొండ కోర్టుకు వెళ్లి వస్తుండగా రజాకార్లు బిక్కేరు వాగులో అడ్డగించి వారితోనే గుంత తీయించి అందులోనే వారిని సగం పూడ్చి కాల్చి చంపారు. మోత్కూరు పాత తాలూకా పరిధిలోని సదర్శాపురం గ్రామంలో ఓ భూస్వామి తీగల లచ్చయ్యను అతడి కుమారుడు శివయ్య సమాచారం చెప్పాలని కొట్టగా చెప్పకపోవడంతో ఊరి జనం చూస్తుండగానే కాల్చి చంపి అక్కడే ఉన్న ఎడ్ల బండిపై వేసి తగలబెట్టారు. గ్రామ భూస్వామి ఆగడాలను కొరియర్‌గా పనిచేస్తున్న గ్రామానికి చెందిన పర్రెపాటి నర్సయ్య దళనాయకులు నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డికి తెలిపారు. దీంతో వారి దళం మోత్కూరు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి అక్కడ తలదాచుకున్న భూస్వామిని కాల్చి చంపింది. అదే సమయంలో ప్రజలను దోచుకుంటున్న దస్తగిరి అనే పోలీసును కూడా చంపారు. అనంతరం ఎస్ఐ గడ్డం అమీన్ సాయుధ పోరాట దళాలు అంతమొందించాయి. సాయుధ పోరాటంలో మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరెడ్డి, సుద్దాల హన్మంతు, కొప్పుల నర్సింహారెడ్డి, దూదిపాల పెద్దసత్తిరెడ్డి, చల్ల లింగయ్య లాంటి వారెందరో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట దళాలకు ఈ ప్రాంత ప్రజలు ఎంతో వెన్నుదన్నుగా నిలిచారు.

విజయానికి గుర్తుగా దసరా రోజు జెండాల ఎగురవేత

గుండాల మండలం పల్లెపహాడ్ గ్రామంపైకి తెలంగాణ సాయుధ పోరాట దళాలను పట్టుకోవాలని పోలీసులు, రజాకార్లు రెండుసార్లు ప్రయత్నించారు. మూడోసారి పోలీసులు, రజాకార్లు రాగా, అదే గ్రామానికి చెందిన చాకలి అయిలయ్య దళం స్థానిక బురుజుపై ఉండి కాల్పులు జరిపింది.అయితే సెప్టెంబరు 17న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం కాగా ఆ తర్వాత అక్టోబరులో వచ్చిన దసరా పండగ రోజు అప్పటి సీపీ ఐ నాయకులు ఆ బురుజుపై జెండా ఎగురవేసి విజయోత్సవం చేసుకున్నారు. ఆ ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అప్పుడు ఒక్క సీపీఐ మాత్రమే అక్కడ జెండా ఎగుర వేయగా ఇప్పుడు సీపీఐతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు కూడా జెండాలు ఎగురవేస్తున్నాయి.

ప్రజా ఆయుధమైన కోదండరాంరెడ్డి



(ఆంధ్రజ్యోతి-బీబీనగర్): తెలంగాణ సాయుధ పోరాటయోధుల్లో యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన కొమ్మిడి కోదండరాంరెడ్డి ఒకరు. భూస్వామ్య కుటుంబానికి చెందిన ఆయన 1941 నుంచి ఆంధ్రమహాసభ్యుడిగా కార్యకర్త, కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగి అత్రాఫ్ పల్దాజిల్లాల నిజాం అనుచరులకు సింహస్వప్నంగా మారారు. 1944లో 80మందిలో జైత్రయాత్ర దళాన్ని ఏర్పాటు చేసి వారితో రజాకార్ల క్యాంపులపై దాడులు చేయించారు. వెం కిర్యాల గ్రామంలో తమ దళసభ్యులను పోలీసులకు అప్పగించినందుకు సుంతనపల్లిలో 60మంది రజాకారులపై మూకుమ్మడిగా దాడి చేసి కోదండరాంరెడ్డి ప్రతీకారం తీర్చుకున్నారు. దీంతో 1948 జూలైలో ఖాసీం రజ్వీ తమ్ముడు తయ్యబ్ రజ్వీ నాయకత్వంలో 150మందికి పైగా రజాకార్లు బ్రాహ్మణపల్లి గ్రామం పై దాడి చేసి కోదండరాంరెడ్డి ఇంటికి నిప్పుపెట్టారు. ఈ ఆకృత్యాలను సహించలేని ఆయన 150మంది దళసభ్యులు ప్రజల సహకారంతో దాడిచేసిన వారిని మట్టుపెట్టారు. 1949 జూన్ 6న బ్రాహ్మణపల్లి గ్రామశివారు మంగలోనిబావి వద్ద దళ సభ్యులతో భోజనం చేసేందుకు సిద్ధమవుతున్న కోదండరాంరెడ్డిని దొంగచాటుగా వచ్చిన రజాకార్లు కాల్చి చంపారు. 27ఏళ్ల వయస్సులోనే కోదండరాంరెడ్డి వీరమరణం పొందారు.

రజాకార్లను తరిమికొట్టిన రావులపెంట

నిజాం అనుచరులను ఎదురించడంలో నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తోపుచర్ల ఫిర్కాలోని రావులపెంట దళం ప్రధానపాత్ర పోషించింది. అక్రమ వసూళ్లు, హత్యలకు, అత్యాచారాలకు విసిగిన ప్రజలు నిజాం అనుచరులపై తిరగబడ్డారు. అదేసమయంలో ఉమ్మడి వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో పోలీస్‌స్టేషన్ కేంద్రంగా రావులపెంట, పాములపాడు కేంద్రాల్లో అవుట్‌పోస్టులు ఏర్పాటుచేసి నిజాంకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై అణచివేత చర్యలు చేపట్టారు.

- (ఆంధ్రజ్యోతి-వేములపల్లి)

రావులపెంటలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన చల్లా సీతారాంరెడ్డి 1939లో ఉపాధ్యాయుడిగా పాఠశాలలో ఉద్యమ పాఠాలు బోధించేవారు. దేవులపల్లి వెంకటేశ్వర్‌రావుతో పరిచయంతో ఆయనపై పోలీసుల ఒత్తిళ్లు పెరిగాయి. 1946లో ఉద్యోగాన్ని వదులుకుని సాయుధ పోరాటంలోకి వెళ్లారు. గ్రామమే కేంద్రంగా నారాబోయిన నరసయ్య, గుంటివెంకట నర్సయ్య, గట్టికొప్పుల రాంరెడ్డితో కలిసి పోరాటాలు చేశారు. గ్రామంలోని కోట బురుజు కేంద్రంగా ఉద్యమ కార్యాచరణ చేసి రావులపెంట, పాములపాడు, ఆమనగల్లు గ్రామాల్లో దళాలను ఏర్పాటు చేశారు. ఈ దళాలు మూకుమ్మడిగా దాడి చేసి రజాకార్లను తరిమికొట్టాయి. ఈ పోరాట వ్యూహరచన చేసిన వారిలో నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డిలు ఉన్నారు. పోరాటయోధుల సమాచారం కోసం రజాకార్లు దొండవారిగూడెం గ్రామంలో రేగిచెట్ల కంపను కుప్పగా చేసి కొందరిని అందులో దహనం చేశారు. రావులపెంట, పాములపాడు, తడకమళ్ల గ్రామాల్లో రజాకార్లను పాములపాడు, రావులపెంట దళాలు ఎదురించి పోరాడాయి. హోరాహోరీగా కాల్పులు జరగడంతో నిజాం సైన్యం వెనుదిరిగింది. అనంతరం పోలీసు నాఖాపై దాడి కాల్పుల్లో సబ్బు లింగారెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి వీరమరణం పొందారు.




సాయుధ రైతాంగ పోరాటానికి సూత్రదారులు చల్లా సీతారాంరెడ్డి అని గుర్తించి పట్టుకోవడానికి నిజాం సైన్యం ప్రయత్నించింది. పోరాట యోధులు తిరగబడడంతో పారిపోయారు. నాటి తోపుచర్ల ఫిర్కాలో నిజాం నవాబును ఎదురించిన ఘనత వేములపల్లి మండలంలోని రావులపెంట దళానికి దక్కింది.



చరిత్ర మరువని రోజు సెప్టెంబరు 17





తెలంగాణ చరిత్ర మరువని రోజు 1948 సెప్టెంబరు 17. అది నిజాం నిరంకుశత్వం తలవంచిన రోజు. రజాకార్ల ఆగడాలు అంతమైన రోజు. నాటి రెండు కోట్ల మంది తెలంగాణ ప్రజల హృదయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడిన పర్వదినం. ఈ నేలపై త్రివర్ణపతాకం ఎగిరిన రోజు. నిజాం రాచరిక పాలన ముగిసి, హైదరాబాద్ రాజ్యం భారత ప్రభుత్వంలో కలిసిన ఆ రోజు వెనుక అనేక ఘటనలు ఉన్నాయి. అందులో కొన్ని అంశాలు, ప్రముఖుల అభిప్రాయాలతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి)

తెలంగాణ చరిత్రలోనే మరచిపోలేని సెప్టెంబరు 17 ఘట్టంలో ప్రతినాయకుడు ఖాసీం రజ్వీ. 'మజ్లిస్ ఎ ఇత్తేహద్ ఉల్ ముస్లిమీన్' నాయకుడు. ఆయన స్వస్థలం మరఠ్వాడాలోని ఉస్మానాబాద్ జిల్లా లాతూర్. అలీగఢ్‌లో న్యాయశాస్త్రం అభ్యసించిన అనంతరం హైదరాబాద్‌లో కొంతకాలం వకీలు మహమ్మద్ అలీ ఫాజిల్ దగ్గర సహాయకుడిగా పనిచేశాడు. తర్వాత సొంతూరుకు వెళ్లిన అతను మజ్లిస్ స్థానిక నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందాడు. యావదాస్తిని సంఘానికి రాసిచ్చి నాయకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించాడు. కొద్దిరోజులకే సంస్థ పగ్గాలు చేపట్టాడు. సమయస్ఫూర్తి, వాగ్ధాటితో సామాన్యులను ఆకట్టుకున్న రజ్వీ నిజాం ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగాడు. రజాకార్ ఉద్యమానికి నాయకత్వం వహించాడు. హింసాత్మక ఘటనలకు కారకుడయ్యాడు. పోలీసు చర్య అనంతరం రజ్వీని భారత సైన్యం అరెస్టుచేసి తిరుమలగిరి సైనికకారాగారంలో నిర్బంధించింది. 1957, సెప్టెంబరు11న విడుదలయ్యాడు. అదే నెల18న నగరం నుంచి ముంబైకు, అక్కడి నుంచి పాకిస్థాన్‌కు వెళ్లిపోయాడు. కరాచీలో ఒక అనామకుడిగా జీవనం సాగిస్తూ న్యాయవాదిగా ప్రాక్టీసు మొదలుపెట్టాడు. ఒకనాడు ఈ నేలను శాసించాలనుకున్న ఇత్తేహదుల్ సారథి 1970, జనవరి15న ఓ సాధారణ వ్యక్తిగా కన్నుమూశాడు.

భయంతో ఆస్తులమ్మారు



పోలీసు యాక్షన్‌కు వారం ముందు 'బక్రీదుకు గొర్రెలను కాదు, హిందువుల తలలు నరుకుతాం. వాళ్ల రక్తంతో హోలీ ఆడతాం' అని రజాకార్ నాయకుడు ఖాసీం రజ్వీ ప్రకటించినట్లుగా నగరమంతా వదంతులు వ్యాపించాయి. దాంతో హిందువులంతా భయంతో ఆస్తిపాస్తులు అమ్ముకొని బతికినన్నాళ్లు అయినా ఆనందంగా జీవించాలని విందులు చేసుకున్నారు. అదే సమయంలో భారత సైన్యం ప్రవేశించడంతో నిజాం లొంగిపోయాడని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. యుద్ధ ట్యాంకులు, వాహనాలకు పూలమాలలు వేసి, భారత జవానులకు లడ్డూలు తినిపిస్తూ సంబురాలు చేసుకున్నారు. ముస్లింలంతా రజాకార్లు కాదు. ఆ సమయంలో రజాకార్ల దాడినుంచి ఎంతోమంది హిందువులను ముస్లింలు కాపాడారు. ఈ విషయాలన్నీ ప్రత్యక్ష సాక్షి మా అక్కచెప్పగా నాకు తెలిశాయి.

- పరవస్తు లోకేశ్వర్, నగర చరిత్ర పరిశోధకుడు

నిజాం ప్రధానిమీదా రజాకార్ల దాడి

నిజాం నిరంకుశ పాలనలో సామాన్యుల మానప్రాణాలను హరించిన రజాకార్లు నిజాం ప్రధాని మీదా దాడి చేయడం కొంత మందికే తెలుసు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని ఓ ఆస్పత్రి ఆవరణలో తలెత్తిన ఘర్షణలో తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించాలన్న కాంక్షతో కొంత మంది రజాకార్లు ఆనాటి ప్రధాని అధికారిక నివాసం షా మంజిల్(ప్రస్తుతం రాజ్‌భవన్)ను ముట్టడించారు. లోపల గృహోపకరణాలకు నిప్పుపెట్టారు. అంతటితో ఆగక ప్రధానమంత్రిపై సైతం దాడికి పాల్పడ్డారని మందుముల నరసింహారావు జ్ఞాపకాల్లో ప్రస్తావించారు.

దక్కన్ రేడియోలో స్వాతంత్ర్య ప్రకటన

భారత ఆర్మీ 1948, సెప్టెంబరు18న నగరానికి చేరింది. అంతకు ఒకరోజు ముందు రోజు సెప్టెంబర్17న ఖాసీం రజ్వీ హైదరాబాద్‌లో నరమేధానికి వ్యూహం పన్నాడు. ఈ విషయం తెలిసి ఉస్మానాబాద్ కలెక్టర్ మొహమ్మద్ హైదర్ ఆనాటి నిజాం పోలీసు ఉన్నతాధికారి నవాజ్ దీన్‌యార్‌జంగ్ దగ్గరకు పరుగుతీశాడు. ఇరువురు ఫోన్‌ద్వారా రజ్వీకి నచ్చజెప్పి కల్లోలాన్ని ఆపించారు. ఈ విషయాన్ని మొహమ్మద్ హైదర్ జ్ఞాపకాల్లో రాశారు. అంతకు ముందురోజే సైన్యాధ్యక్షుడు ఎల్.ఇద్రూస్ నిజాంను కలిసి సైన్యాన్ని ప్రతిఘటించడం వల్ల మరింత ప్రాణ నష్టం మినహా మరేమీ లేదని విన్నవించాడు. దీంతో సెప్టెంబరు17న మొదట ఖాసీం రజ్వీ ఖైరతాబాద్‌లోని దక్కన్ రేడియో ద్వారా తన ఓటమిని అంగీకరించాడు. ఆ తర్వాత కేఎంమున్షీతో కలిసి దక్కన్ రేడియోకు చేరుకున్న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్... భారత సైన్యాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో కొన్ని వందల ఏళ్ల రాచరిక పాలన నుంచి ఈ నేలకు స్వాతంత్ర్యం సిద్ధించింది. ప్రజలంతా ఆనందోత్సాహాలతో సంబురాలు చేసుకున్నారు. నగర వీధుల్లో జాతీయ జెండా ఎగరేశారు.


పోరాట చరిత్రను వక్రీకరించద్దు



నిజాం వ్యతిరేక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రతో సంబంధం లేని వాళ్లు విమోచనం అంటూ రాద్ధాంతం చేయడంసరికాదు. ఆ మహత్తర పోరాటంలో ప్రాణాలకు తెగించి మరీ పోరాడిన మేమంతా బతికుండగానే ఈ నేల చరిత్రను వక్రీకరిస్తున్నారు. త్యాగాలను అవమానిస్తున్నారు. కొత్త రాజకీయ ఎత్తుగడలో భాగంగానే వాళ్లు నాలుగేళ్లుగా విమోచనం పాటెత్తుకున్నారు. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుల సాయుధపోరాటం వల్లే హైదరాబాద్ సంస్థానం భారత ప్రభుత్వంలో విలీనమైందనేది వాస్తవం.

- కందిమళ్ల ప్రతాపరెడ్డి, కార్యదర్శి, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్

కమ్యూనిస్టులకు ఆయుధాలు అందించా



నాది భూస్వామ్య కుటుంబమే అయినా, నిజాం వ్యతిరేక పోరాటంలో చురుగ్గా పాల్గొన్నా. అప్పట్లో హెచ్ఎస్‌సీ ప్రీఫైనల్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులనే వార్షిక పరీక్షలకు పంపేవారు. దీనికి వ్యతిరేకంగా ఆల్ హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్ పెద్ద ఉద్యమమే లేవనెత్తింది. అందులో నేనూ పాల్గొన్నా. అలా మగ్దూం, జావెద్ రజ్వీ, సీహెచ్ రాజేశ్వరరావు, రాజ్‌బహదూర్ గౌర్ లాంటి కమ్యూనిస్టు నాయకులతో పరిచయం ఏర్పడింది. నిజాం వ్యతిరేకపోరాటంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఎన్నోసార్లు మందుగుండు సామాగ్రి, తుపాకీలు లాంటి ఆయుధాలు రహస్యంగా అందించా. కొన్నాళ్లు రహస్య జీవితం గడిపా. కమ్యూనిస్టు పార్టీ చైతన్యంతో వారసత్వంగా వచ్చిన వందలఎకరాల భూమిని పంచాను.

- మొహ్మద్ ఖాజా మొయినుద్దీన్, నిజాం వ్యతిరేక పోరాటయోధుడు, 99ఏళ్లు

బీ.వెల్లెంల రిజర్వాయర్‌కు నీటి విడుదల



బీ.వెల్లంల రిజర్వాయర్‌లోకి చేరుతున్న నీరు

నార్కట్‌పల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బీ.వెల్లెంల ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం రిజర్వాయర్‌కు మంగళవారం నుంచి నీటి విడుదల ప్రారంభమైంది. పానగల్‌లోని ఉదయసముద్రం నుంచి నీటివిడుదల నిలిపివేయడంతో పాటు ఉన్న నీటిని పలు గ్రామాల్లో సాగునీటి అవసరాలను కాల్వలకు విడుదల చేయడంతో రిజర్వాయర్‌లో నీటి నిల్వలు డెడ్ స్టోరేజీకి చేరాయి. అయితే పానగల్ రిజర్వాయర్ కట్ట రివిట్‌మెంట్ ఓ చోట దెబ్బతిన్న కారణంగా కొన్నిరోజులు బీ.వెల్లెంల రిజర్వాయర్‌కు నీటి సరఫరా జరగలేదు. తాజాగా నాగార్జునసాగర్ క్రస్ట్‌గేట్లు పూర్తిస్థాయిలో ఎత్తివేయడంతో పాటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బీ.వెల్లెంల ఉదయసముద్రం ప్రాజెక్టు పంప్‌హౌజ్‌లో ఉన్న రెండు మోటార్లలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఒక మోటారును ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు. రిజర్వాయర్ (0.302 టీఎంసీ) పూర్తిస్థాయిలో నిండే వరకు పంపింగ్ కొనసాగుతుందని ప్రాజెక్టు ఏఈ తెలిపారు.

ఎరువుల విక్రయాలను నమోదుచేయాలి



చిట్యాలలో ఆగ్రో రైతుసేవాకేంద్రంలో స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

చిట్యాల, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఎరువుల విక్రయాల వివరాలను దుకాణదారులు ఎప్పటికప్పుడు ఈపోస్ మిషన్‌తో స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని నల్లగొండ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా చిట్యాలలోని ఆగ్రో రైతుసేవాకేంద్రం, మన గ్రోమోర్ కేంద్రాలను ఆయన పరిశీలించి, మాట్లాడారు. యూరియా, ఇతర ఎరువులను ప్రభుత్వ ధరకు మించి విక్రయించవద్దని, రోజువారీ ఎరువుల లభ్యతను బోర్డుపై ప్రదర్శించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణదారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో పగడిమర్రి గిరిబాబు పాల్గొన్నారు.

దాడి కేసులో ముగ్గురు రిమాండ్

చివ్వెంల, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : భూతగాదాల నేపథ్యంలో మహిళపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట జిల్లా చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎంజీనగర్‌తండాకు చెందిన రత్నావత్ జానమ్మపై ఈ నెల 10న భూ తగాదాలను మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన రత్నావత్ మహేష్, రత్నావత్ రవి, రత్నావత్ శ్రీను కలిసి దాడిచేశారు.ఈ ఘటనపై రత్నమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దాడికి పాల్పడిన ముగ్గురిని కో ర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

ఎరువుల దుకాణం సీజ్, కేసు నమోదు

మద్దిరాల, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలకేంద్రంలోని స్వర్ణ ఎరువుల దుకాణాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఏవో అనిషారోహి తెలిపారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ దుకాణ యజమాని యూరియా బస్తా రూ.266ఉండగా రూ.320విక్రయించినట్లు తెలిపారు.యూరియా బస్తాతో పాటు పోటాష్ తీసుకోవాలని రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు ప్రకారం దుకాణాలు నిర్వహించాలన్నారు. లేకుంటే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎనిమిది మంది బైండోవర్

మర్రిగూడ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : రాత్రి వేళలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది మందిని గుర్తించి తహసీల్దార్ వద్ద మంగళవారం బైండోవర్ చేసినట్లు సీఐ దూది రాజు తెలిపారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని చర్లగూడెం రిజర్వాయర్ నుంచి వెంకేపల్లి, వెంకేపల్లి తండా, చర్లగూడెం గ్రామాల పరిధిలో రాత్రి వేళలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. విచారించగా ఇసుకను తరలిస్తున్నట్లు నిర్ధారణ అయ్యిందని సీఐ రాజు అన్నారు. దీంతో ఎనిమిది మందిని గుర్తించి వారిని మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. అనుమతి లేకుండా రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలిస్తే రూ.లక్ష జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



సత్యనారాయణ మృతదేహం

మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సటి సత్యనారాయణ(75) కిరాణదుకాణం వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా సోమవారం రాత్రి నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై వాడపల్లి వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం నల్లగొండ జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. సత్యనారాయణ మనుమరాలు మందడి హరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

బస్సు ఎక్కేందుకు వెళ్తుండగా



విజయ(ఫైల్)

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మోపెడ్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో మహిళ మృతి చెందింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో మంగళవారం జరిగింది. పీఏపల్లి మండలానికి చెందిన సంకు లింగారెడ్డి తన అక్క పాశం విజయ(42)ను హైదరాబాద్‌కు బస్సులో పంపించేందుకు కొండమల్లేపల్లికి మోపెడ్‌పై వస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని చిన్నఅడిశర్లపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకోగానే సాగర్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు వెనక నుంచి కారు లింగారెడ్డి మోపెడ్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పాశం జయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను 108 వాహనంలో చికిత్స నిమిత్తం దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనలో గాయాలపాలైన లింగారెడ్డిని చికిత్స నిమిత్తం దేవరకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. విజయ భర్త జైపాల్‌రెడ్డి హైదరాబాద్‌లో పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా ఈ ఘటనకు సంబంధించి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రమేష్ తెలిపారు.

టీజీఐఐసీ ఆధీనంలోకి

..దండుమల్కాపురం టెక్స్‌టైల్ పార్క్



కంపచెట్లతో నిండిన సీఎఫ్‌సీ భవనం



నిరుపయోగంగా కుట్టుమిషన్లు

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధి బాధ్యతలను టీజీఐఐసీ(తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్)కి అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ సొసైటీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచని టెక్స్‌టైల్ పార్క్, గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ తరహాలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. ఇక నుంచి పార్క్‌లో చేనేత యూనిట్లతోపాటు ఇతర చిన్న తరహా పరిశ్రమలు స్థాపించవచ్చు.

తెలుగుదేశం హయాంలో..

చేనేత కార్మికుల ఆత్మహత్యలు అరికట్టేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం శివారులో 65వ నెంబర్ జాతీయరహదారి పక్కన 50 ఎకరాల విస్తీర్ణంలో రూ.3.31కోట్లతో టెక్స్‌టైల్ పార్క్‌ను నెలకొల్పారు. 2003లో అప్పటి మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి ఈ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. తొమ్మిది నెలల్లో పార్క్ పనులు పూర్తిచేసి 10వేల మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాల్సి ఉంది. రెండు దశాబ్దాలు దాటినా పార్క్ పనులు సగం కూడా పూర్తికాలేదు. పార్క్‌లో 67మందికి 110 యూనిట్లు కేటాయించారు. సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో అనేకమంది యూనిట్ల పనులు నేటికీ ప్రారంభించలేదు. కేవలం 40మంది యూనిట్ నిర్మాణాలు పూర్తిచేశారు. సరైన వసతులు లేకపోవడంతో అవి కూడా మూతపడ్డాయి. ప్రస్తుతం ఏడు యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి.

శిథిలావస్థకు చేరిన సీఎఫ్‌సీ బిల్డింగ్, పరిశ్రమలు

చేనేత జౌళిశాఖ ఆధీనంలో ఉన్న పార్క్ రెండు దశాబ్దాలు దాటినా అభివృద్ధికి నోచలేదు. కామన్ ఫెసిలిటీ సెంటర్ భవనంలోని శిక్షణా కేంద్రం గదులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, అనేక యూనిట్లు శిథిలావస్థకు చేరాయి. అందులో కంపచెట్లు పెరిగాయి. సెక్యూరిటీ లేకపోవడంతో పలు యంత్రాలు చోరీకి గురయ్యాయి. ప్రహరీ కూలిపోయింది. పార్క్‌కు సంబంధించి, అర ఎకరం భూమి అన్యాక్రాంతమైంది. సరైన విద్యుత్ సౌకర్యంలేదు. చేనేత జౌళిశాఖ అధికారులు నిర్వహణ బాధ్యతల నుంచి చేతులెత్తేయడంతో పార్క్ అస్తవ్యస్తంగా మారింది. పార్క్‌ను పట్టించుకునే వారు కరువయ్యారు. 10మంది మాత్రమే యూనిట్ యజమానులు ఉండటంతో పార్క్ నిర్వహించలేకపోయారు.

ఫలించిన పోరాటం

చేనేత జౌళిశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పార్క్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పార్క్ నిర్వహణ బాధ్యతలు టీజీఐఐసీకి అప్పగించాలని కొన్నేళ్లుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ మేరకు యూనిట్ యజమానులు లోకల్ ఏరియా అథారిటీ ఆఫ్ సొసైటీ (ఐలా) ఏర్పాటు చేసుకున్నారు. ఐలా ద్వారా టీజీఐఐసీకి అప్పగించాలని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాం నుంచి పోరాటం చేస్తున్నారు. ఎట్టకేలకు మల్కాపురం టెక్స్‌టైల్ పార్క్ యజమానుల కోరిక మేరకు స్పందించి టీజీఐఐసీకి అప్పగించింది. ఇక నుంచి టెక్స్‌టైల్‌కు మహర్దశ పట్టనుందని యజమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

టీజీఐఐసీకి అప్పగించడం అభినందనీయం



దండుమల్కాపురం టెక్స్‌టైల్ పార్క్ నిర్వహణ, అభివృద్ధి బాధ్యతలు టీజీఐఐసీకి అప్పగించడం అభినందనీయం. మా ఆశయం ఫలించింది. టీజీఐఐసీ ఐలా ఆధ్వర్యంలో పార్క్‌ను అభివృద్ధి చేస్తాం. వివిధ కారణాలతో 38మంది యూనిట్ యజమానులు కోర్టులో కేసువేశారు. కోర్టు కేసులు వెకేట్ చేయించి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలి. చేనేత జౌళిశాఖ వద్ద ఉన్న రూ.86లక్షల నిధులను ఐలాకు బదిలీ చేయాలి. సీఎఫ్‌సీ భవనానికి మరమ్మతులు చేయాలి.

ఎంకే.ప్రసాద్, ఐలా అధ్యక్షుడు

రసాయన ఎరువులతో
ఆహారం విషతుల్యం

● ఫిలిప్పీన్స్, సింగపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు



అమేయా కృషి విజ్ఞాన కేంద్రంలో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

భువనగిరి రూరల్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): అధిక పంటల ఉత్పత్తి కోసం రసాయన ఎరువులను వినియోగిస్తే ఆహారం విషతుల్యం అవుతుందని ఫిలిప్పీన్స్, సింగపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆండ్రీలిమ్, జోసెఫిన్ గుంభలూ అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం రామకిష్టాపురంలో అమేయా కృషి వికాస కేంద్రాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. సేంద్రియ ఎరువులతో సాగు చేస్తున్న జిట్టా బాల్‌రెడ్డి, జిట్టా జ్యోతిరెడ్డిలను వారు అభినందించారు. మానవ మనుగడకు ప్రమాదకరంగా మారిన క్యాన్సర్ నివారణకు ఫిలిప్పీన్స్‌లో వినియోగిస్తున్న 3 సీ (క్యారెట్, కుకుంబర్, సెలరీ) ద్రావణం తయారీని వివరించారు. వారివెంట మెదక్ జిల్లాకు చెందిన ఎన్జీవోలు జాన్సన్, రాజు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్‌కు చెందిన అభ్యుదయ రైతులు పిట్టల శ్రీశైలం, ధర్మారెడ్డి, ఐస్‌క్రీమ్ మిల్లెట్ ఆవిష్కర్తలు నరేశ్, లక్ష్మణ్, కురియన్, మన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, రామకిష్టాపురం విత్తనోత్పత్తి ఎఫ్‌పీవో సిద్ధారెడ్డి, సీఈవో శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ కత్వ
డీపీఆర్ సిద్ధం చేయాలి

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ టౌన్, మర్రిగూడ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ ప్రాంతంలోని సాగునీటి అవసరాలకోసం చిన మూసీలోని మైసమ్మ కత్వ వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనుల కోసం సర్వేచేసి డీపీఆర్‌ను సిద్ధంచేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఇరిగేషన్ అధికారులతోపాటు రిటైర్డు ఇంజనీర్లఫోరం సభ్యులతో నియోజకవర్గంలోని వివిధ ప్రాజెక్ట్‌లపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృథాగా వెళుతున్న జలాలను లిఫ్ట్ ద్వారా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల చెరువులు, కుంటలను నింపి రైతులకు సాగునీటి సమస్యను తీర్చేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేకు రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి వివరించారు. మూసీనదిలో మైసమ్మ కత్వ వద్ద లిఫ్ట్‌ను ఏర్పాటుచేసి జలాలను దండు మల్కాపురం, కైతాపురం, లక్కారం, తంగడపల్లి, చౌటుప్పల్, డి.నాగారం, పంతంగి తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటలను నింపితే భూగర్భజలాలు గణనీయంగా పెరిగి వ్యవసాయరంగం సస్యశ్యామలమవుతుందన్నారు. లిఫ్ట్ ద్వారా వచ్చే జలాలతో చౌటుప్పల్ మండలంతోపాటు సంస్థాన్‌నారాయణపురం, మునుగోడు, చిట్యాల మండలాలలోని గొలుసుకట్టు చెరువులు, కుంటలు నిండి సాగునీటి అవసరాలను తీర్చుతాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఇందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులకు సంబంధించి సర్వేచేసి డీపీఆర్‌ను రూపొందించాలన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం రిజర్వాయర్‌నుంచి చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లోని తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.1200కోట్లతో సిద్ధంచేసిన ప్రణాళికలపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ ప్రణాళికలో చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌కు ఈ రిజర్వాయర్ నుంచి తాగునీరు అందించేందుకు రూపకల్పన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. శివన్నగూడెం రిజర్వాయర్ పనులు 80శాతం పూర్తయ్యాయని, రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు మొదలు కాలేదన్నారు. ఈ పనులపై సర్వేచేసి డీపీఆర్‌ను సిద్ధంచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నీటి పారుదల శాఖ మంత్రితోపాటు సంబంధిత అధికారులతో చర్చించి మహబూబ్‌నగర్‌లోని ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించే విధంగా రూ.1800కోట్లతో పరిపాలన అనుమతులను తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రాములు, డీఈ కాశీం తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు

యాదగిరిగుట్ట, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్యకల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖ మండపంలో సుదర్శన నారసింహహోమం, నిత్య తిరుకల్యాణపర్వాలను పాంచారాత్రగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి, ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్యపూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.23,36,360 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు.



ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

22 నుంచి దేవీశరన్న నవరాత్రోత్సవాలు

ఈ నెల 22 నుంచి వచ్చే నెల 2వరకు దేవీ శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు. తొమ్మిది రోజులపాటు శివాలయంలో జరిగే నవరాత్రోత్సవాల్లో రూ. 1,116(దంపతులు మాత్రమే), ఒక రోజు సప్తశతి పారాయణాలు, లక్ష కుంకుమార్చనలకు వేర్వేరుగా రూ.116 చెల్లించి పాల్గొనేందుకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో నిత్యం జరిగే రుద్ర హోమం రద్దు చేసినట్లు ఈవో తెలిపారు.

మఠంపల్లి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనృసింహుని కల్యాణం మంగళవారం కన్నుల పండువగా సాగింది. భక్తవత్సలునికి నిజాభిషేకం, నిత్యార్చనలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలకు శ్రీకారం

మట్టపల్లివాసుడి ఆలయంలో ఈనెల 19 నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న పవిత్రోత్సవాలకు గురువారం రాత్రి యాజ్ఞీకులు శ్రీకారం చుట్టనున్నారు. వేడుకల వివరాలను మంగళవారం ఆలయ ధర్మకర్తలు, ఈవో వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.



యాత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ

జ్యోతిర్లింగాలు, షిర్డీయాత్రకు స్పెషల్ బస్‌సర్వీసులు

సూర్యాపేట అర్బన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రలోని నాలుగు జ్యోతిర్లింగాలు, షిర్డీయాత్రకు సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి స్పెషల్ బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జీ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని డిపోలో యాత్ర కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. బాసర సరస్వతీ దేవాలయం, నాందేడ్‌లోని సిక్కు స్వర్ణదేవాలయం, పర్లి వైద్యనాథ్ జ్యోతిర్లింగం, ఎల్లోరా గుహలు, ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం, శనిసింగనపూర్, శనీశ్వర దేవాలయం, షిర్డీ సాయిబాబా దేవాలయం, నాసిక్ పంచవటి, కాలరామ మందిరం, త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం, భీమశంకేశ్వర జ్యోతిర్లింగం, పుండరీపురం పాండురంగ విఠలాస్వామి దేవాలయం, తుల్జాపూర్ తుల్జాభవానీ శక్తిపీఠం దర్శించుకోవచ్చన్నారు. ఈ నెల 23న రాత్రి 7గంటలకు సూర్యాపేట కొత్తబస్టాండ్ నుంచి బస్సు బయలుదేరుతుందని, ఈ నెల 28న సూర్యాపేటకు తిరిగి చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ.6వేలు, చిన్నపిల్లలకు రూ.4వేల చార్జీ ఉంటుందన్నారు. వివరాలకు సెల్:9948303712 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డీ.సైదులు, రమశ్రీ, ధనమ్మ, రవికుమార్, ఏకాంబరం, అబ్దుల్‌గని, సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు అవకాశం

చిట్యాల రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్ చదివేందుకు అడ్మిషన్లు ఈ నెల 18వ తేదీ వరకు అవకాశం ఉందని నల్లగొండ జిల్లా చిట్యాల మండల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పానుగోతు సైదానాయక్, సహాయ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కారణాలతో చదువును మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ సొసైటీ ద్వారా పూర్తి చేయవచ్చన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి చిన్నకాపర్తి ఉన్నత పాఠశాలలో తరగతులను నిర్వహిస్తారని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు టెన్త్‌లో చేరేందుకు అర్హులన్నారు. ఓపెన్ ఇంటర్‌లో చేరేవారు 15 సంవత్సరాలు నిండి 10వ తరగతి పాస్ మెమో, ఆధార్, కులధ్రువీకరణ జీరాక్స్ రెండు జతలతో పాటు ఒక ఫొటోను అందజేయాలని తెలిపారు. విద్యార్థుల కోసం ఓపెన్ టెన్త్, ఇంటర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకే ఏడాదిలో ఇంటర్‌ను పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఇతర వివరాల కోసం 9441331489, 9441291637 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపిక



తలారి హెన్నా

తుర్కపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తలారి హెన్నా ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైంది. వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో ఈ నెల 15న నిర్వహించిన అండర్-14 బాలికల విభాగంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైంది. క్రీడాకారిణి హెన్నాతో పాటు ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళిని ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే



నారాయణపురంలో ధర్మభిక్షం విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం, సీపీఐ నాయకులు

చౌటుప్పల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలకేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. దొడ్డి కొమురయ్య, ధర్మభిక్షం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం రాజును తెలంగాణ ప్రాంతం నుంచి తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన చరిత్రను, బీజేపీ వక్రీకరించి హిందూ, ముస్లింల మధ్య జరిగిన యుద్ధంలా వక్రీకరిస్తోందన్నారు. సమాజంలో గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తోందన్నారు. సాయుధ పోరాటంలో సామాన్యులే సమరాన్ని నడిపిన ఘనత ఈ పోరాటానికి ఉందన్నారు. రాజకొండ ప్రాంత గెరిల్లా దళాలకు అండగా నిలబడిన గుత్తా సీతారాంరెడ్డి, రాజబహదూరగౌర్, బొమ్మగాని ధర్మభిక్షం, కృష్ణమూర్తి లాంటి వాళ్లు ఎందరో పోరాడారన్నారు. ఈ గడ్డలో సాయుధ పోరాట అమర వీరుల స్మృతిని ఏర్పాటుచేసి నేటి యువత, విద్యార్థులకు చరిత్రను తెలిసేలా పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే అధికారికంగా తెలంగాణ విలీన దినంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు బచ్చనబోయిన గాలయ్య, కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక బాస్కర్, కలకొండ సంజీవ, చిలువేరు ఆంజయ్య, దేశిడి నరేందర్ రెడ్డి, వీరమల్ల యాదయ్య, సుర్వి నర్సింహ, పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి




విలేకరులతో మాట్లాడుతున్న గోలి మధుసూదన్‌రెడ్డి

నకిరేకల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ చొరవతోనే స్వాతంత్ర్యం వచ్చిందని బ్రిటీషర్లు నల్లగొండ జిల్లాకు చెందిన 350 మందిని ఊచకోత కోశారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణపై మొదటి సంతకం చేస్తుందన్నారు. సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి మండల వెంకన్న, నాయకులు పబ్బు వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, చినేని జాని, గర్రె మురళిమోహన్, బుడిగె సైదులు, బండ మధూకర్‌రెడ్డి, సైదులు, బోనగిరి వెంకటేశ్వర్లు, రాచకొండ గోపి, చందుపట్ల వేణుమాధవ్, కారింగుల యాదగిరి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై బకాయిల భారం

● నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు



(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

రూ.కోట్లలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయపోవడాన్ని నిరసిస్తూ ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు నిలిపివేయనున్నాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి నిలిపివేత నిర్ణయాన్ని అమలు చేయనున్నాయి. ఆర్థికపరమైన అడ్డంకులు తొలగించడం ద్వారా పేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన, అత్యవసరంగా వైద్యం పొందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం బకాయిల నిధులు విడుదల చేయాలని ఆసుపత్రుల యజమాన్యాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఏడాదిగా చెల్లించకపోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బకాయిల్లో కేవలం 10 శాతం మాత్రమే విడుదల చేయడంతో రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయాయి. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ కలిగిన ఒక్కో ఆసుపత్రికి ప్రభుత్వం రూ.కోట్లలో బకాయిలు చెల్లించాల్సి ఉండగా కనీసం 30 శాతం నిధులైనా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సంబంధిత యూనియన్ వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇక బకాయిలభారం మోయలేమని, నిధులు విడుదల చేసేవరకూ ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేస్తున్నారు.

సేవలు పెంచినా పెరగని చార్జీలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2007లో ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు కలిగిన పేదలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో దీర్ఘకాలిక, ఖరీదైన వైద్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద వెసులుబాటును కల్పించింది. పేదరోగుల వైద్యచికిత్సకు అయిన ఖర్చును ఈ పథకం కింద ప్రభుత్వమే భరించి ఆసుపత్రులకు నిధులు విడుదల చేస్తోంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 1,672 వ్యాధులకు చికిత్సచేయగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అదనంగా 163 వ్యాధులకు మొత్తంగా 1,835 రకాలకు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ కలిగిన ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సను పొందేలా అవకాశం పెంపొందించారు. డయాలసిస్ మొదలుకొని గుండెజబ్బుల వరకు ఆర్యోగ్యశ్రీ సేవలను విస్తరించారు. గతంలో రేషన్‌కార్డు కలిగిన కుటుంబ సభ్యులందరికీ రూ.5 లక్షల్లోపు వైద్యం పొందే అవకాశం ఉండగా, ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచారు. కాగా ఉద్యోగుల, జర్నలిస్టుల ఆరోగ్య పథకం కింద రెండేళ్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. వైద్యం చేస్తే వచ్చే డబ్బుల కన్నా రోగి చికిత్సకు ఔషధాలు, శస్త్రచికిత్స ఖర్చులకు డబ్బులు లేక కొన్ని ఆసుపత్రులు ఇప్పటికే అనధికారికంగా ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ కింద సేవలను నిలిపివేశాయి. మరోవైపు వీటి ఫీజును పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని కోరినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

రూ.115 కోట్లకు పై బకాయిలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 56 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా లక్షలాది మంది పేదలు ఉచిత వైద్యసేవలు పొందుతున్నారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం(జేహెచ్ఎస్) కింద వైద్య సేవలు పొందుతున్నారు. కాగా ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల, జర్నలిస్టులకు వైద్య సేవలకు ప్రభుత్వం కొంతకాలంగా నిధులు విడుదల చేయకపోవడంతో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఆరోగ్యశ్రీ బకాయిలు సుమారు రూ.115 కోట్లకుపైగా ఉన్నట్లు వైద్యరంగ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. గత ఆగస్టులో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని యాజమాన్యాలు హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి మూడు నెలలకు సంబంధించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి 10 శాతం నిధులు మాత్రమే విడుదల చేసినట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. చర్చల సందర్భంలో ప్రభుత్వం క్రమం తప్పకుండా బకాయిలు చెల్లింపు, ధరల పునరుద్ధరణ చేస్తామని మాట ఇచ్చి పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పందించే వరకూ ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయనున్నట్లు ప్రకటించారు.

ధరలు పునఃసమీక్షించాలి



పెరిగిన ధరలకు అనుగుణంగా ఈఎస్‌హెచ్, జేఎస్‌హెచ్ ఫీజులను పునఃసమీక్షించాలి. తక్షణమే 30 శాతం పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి. బకాయిల భారంతో ఆసుపత్రి నిర్వహణ కష్టంగా మారింది. ప్రభుత్వం బకాయిలు విడుదలచేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు అందేలా చర్యలు చేపట్టాలి.

డా.మువ్వా రామారావు, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

CLASSIFIEDS

AYURVEDAM

★ లైంగిక సమస్యలతో బాధపడుతున్నారా? అంగస్తంభన లేకపోవడం, ఎక్కువ సేపు చేయలేక పోవడం, టైమింగ్, లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు మాలికా ఔషదం, వయసు పైబడినవారు వాడవచ్చు: 81067 89509.

AJY_219189

WANTED

★ నల్లగొండ పట్టణంలో టీ స్టాల్ అడ్డా కిరాయికి ఇవ్వబడును. టిఫిన్ మాస్టర్లు కావలెను సంప్రదించండి సెల్ : 6300525482

AJY_248053

సర్టిఫికెట్లు పోయినది

★ యాదాద్రి జిల్లా, ఆత్మకూరు(ఎం) మండలం, కూరెళ్ల గ్రామానికి చెందిన వేట ప్రకాష్ రెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి గారి టెన్త్, ఇంటర్ మెమోలు పోయినవి. ఈనెల 10వ తేదిన కూరెళ్ల నుండి హైద్రాబాద్‌కు బస్సులో వెళ్తుండగా నా మెమోలు పడిపోయాయి. దొరికిన వారు 9948502006 కు ఫోన్ చేయగలరు.

AJY_

VEHICLE FOR SALE

1)AP-29-BW-6727 MARUTI ERTIGA VDI Model-2013
2)TS-07-UB-0072 BHARAT BENZ 911-7 Model-2014
3)TS-07-KF-5046 MARUTI ERTIGA VDI Model-2013
వాహనములు 22-9-25న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్ ✆ 81426 68344, 88865 24747

AJB-738

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED
NLG+SRPT+YGT (3Dist)
210/- Only
Extra Line 45/- Only
For Ads Contact :
NALGONDA DIST 9985413656 9985413365
SURYAPET DIST 9703618713, 9985401015
YADADRI BHONGIRI DIST 8885995946

మహిళలకు ఉచిత వైద్య శిబిరం

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఈ నెల 16న మహిళలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ పావని తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ శిబిరానికి గైనిక్, కంటి, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు హాజరవుతారని, ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం కొనసాగుతుందని, జబ్బులతో ఇబ్బందులు పడే వారు వినియోగించుకోవాలన్నారు.

ముస్లిం మహిళా అవగాహన సదస్సు రేపు

భువనగిరి టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా గురువారం భువనగిరి ఏఆర్ గార్డెన్‌లో ముస్లిం మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు జలీల్‌పుర మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్‌చౌదరి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం జరిగే సదస్సులో ముస్లిం మహిళలందరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో నిర్వాహకులు ఎండీ వలీ బాబా, ఎండీ సుజాయుద్దీన్, ఎండీ కాజం తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్
- సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి



యాదగిరిగుట్ట మండలం కాచారంలో అమరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న జహంగీర్

యాదగిరిగుట్ట రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, చింతలపూడి రాంరెడ్డి, దుంపల మల్లారెడ్డి ఆశయాలను సాధిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రైతు కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండమడుగు నరసింహ అన్నారు. రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని కాచారం గ్రామంలో దుంపల మల్లారెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తికోసం రాజీలేని పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన అమరులు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో వైఎఫ్ జిల్లా కార్యవర్గసభ్యుడు గడ్డం వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరాజు, యాదగిరిగుట్ట పట్టణ సీపీఎం కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, ఎస్‌కె షరీఫ్, బబ్బూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే సహించేది లేదని జహంగీర్ అన్నారు. ఆలేరులో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాటూరి బాల్‌రాజు, గడ్డం వెంకటేష్, ఎంఏ ఎక్బాల్, మండల కార్యదర్శి వెంకటేష్, బాల్‌రాజు పాల్గొన్నారు.

భువనగిరి గంజ్: సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్రహీనులవుతారని జహంగీర్ అన్నారు. భువనగిరిలో అమరుల స్తూపం వద్ద నివాళి అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కొండమడుగు నరసింహ, మాటూరి బాలరాజు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఈర్ల ముత్యాలు, శివ, నర్సన్న, విజయ్, వనం రాజు, కొత్త లలిత పాల్గొన్నారు

ఆలేరు రూరల్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మరువలేనిదని జహంగీర్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన గుండ్లగూడెం, పటేల్‌గూడెం, శ్రీనివాసపురం, ఆలేరు, కొలనుపాకల్లో నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, జూకంటి పౌల్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. అడ్డగూడూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బుర్రు అనిల్ కూమార్, శ్రీనివాసరావు, థామస్, నరసింహ పాల్గొన్నారు.

రాజాపేట: వాస్తవాలను వక్రీకరిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని జహంగీర్ అన్నారు. రాజాపేట మండలం లోని రేణికుంటలో చింతలపురి రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ్మ, మంగ నర్సింహులు, బాలరాజు పాల్గొన్నారు.

రజాకార్లకు ఎదురొడ్డిన వీరుడు



వెంకటనర్సింహారెడ్డి(ఫైల్), పక్కన స్తూపం

వలిగొండ, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): దొరల దోపిడీ, నిజాం రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపి పల్లెలను పోరాటం వైపునకు కదిలించిన విప్లవ పోరాట యోధుడు గాంధీ వెంకటనర్సింహారెడ్డి అలియస్ రాజన్న. వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో 1908 అక్టోబర్‌లో నాటి పోలీస్ పటేల్ ముద్దసాని సీతారామిరెడ్డి. లక్ష్మమ్మలకు జన్మించారు. వీధి బడిలో చదువు పూర్తి కాగానే, హైదరాబాద్‌లోని గోశామహల్ హైస్కూల్‌లో చదువుతూ రెడ్డి హాస్టల్‌లో ఉండేవారు. వామపక్ష భావజాలానికి ఆకర్షితులై ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ అయ్యారు. అహ్మదాబాద్‌లో జైలు జీవితం గడిపారు. ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి ద్వారా ఆంధ్ర మహాసభకు పరిచయమై సుంకిశాల గ్రామానికి ఆర్గనైజర్‌గా పనిచేశారు. మోత్కురు, రామన్నపేట ఏరియాల్లో రజాకార్ల క్యాంపులపై రాజన్న దళం దాడులు చేసింది. పైళ్ల రామచంద్రారెడ్డి, పద్మారెడ్డితో కలిసి నైజాం, రజాకార్, జాగీర్దార్, దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. నాటి మోత్కూర్ గడ్డం అమీన్ కమ్యూనిస్టుల సమాచారం చెప్పాలని చిన్నపిల్లలు, మహిళలను హింసిస్తుండగా, అతనిపై రాజన్న దాడిచేసి తరిమికొట్టారు. పులిగిల్ల రజాకార్‌కు వ్యతిరేకంగా, భూములపై తమకు హక్కులు కావాలని ప్రజలు, యువకులు చేపట్టిన పోరుబాటకు వెంకటనర్సింహారెడ్డి అండగా నిలిచారు. పలు గ్రామాల్లో యువకులను సమీకరించి, గుత్పల సంఘంను ఏర్పాటు చేసి సాయుధ పోరాటాన్ని వెంకటనర్సింహారెడ్డి వీరోచితంగా నడిపారు.

కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు ప్రయోజనం



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటా చలపతి

చౌటుప్పల్ టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): చౌటుప్పల్ పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుతో కక్షిదారులకు ఎంతో ప్రయోజనం కలిగిందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటా చలపతి అన్నారు. కోర్టు ఏర్పాటు చేసి నాలుగేళ్ల పూర్తి చేసుకొని ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం అధ్యక్షుడు వెంకటా చలపతి కేక్ కట్ చేశారు. కోర్టు ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటా చలపతి, మాజీ అధ్యక్షుడు ఎలమోని శ్రీనివాస్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, తాడూరి పరమేష్‌లను న్యాయవాదులు సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.మహిపాల్‌రెడ్డి, జల్లా రమేష్, స్వాతి, శేఖర్, ముత్యాల సత్తిరెడ్డి, ఖయ్యూమ్ పాషా, జ్యోతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలి

- ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): దేవాలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని లింగోజీగూడలోగల శివ మహాదేవ ఆలయ నూతన కమిటీ చైర్మన్ బండమీది ఎల్లయ్య, ధర్మకర్తలు బోసి అన్నపూర్ణ, బాతరాజు యాదయ్య, మాందోరి నరేష్, చెరుకు సాయిబాబా, డి. నర్సింహ్మతో మంగళవారం ఎండోమెంట్ అధికారి నిఖిల్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారి సత్తిరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నేత బీఎన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, మాజీ కౌన్సిలర్ బి.మల్లేశ్, మాజీ సర్పంచ్ ఊదరి నర్సింహ, ఎం.రమేష్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

అమరుల స్మారక భవన నిర్మాణానికి కృషి

మోత్కూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో మోత్కూరు ప్రాంతానికి సముచిత స్థానం ఉంది. నాడు గడ్డం అమీన్‌ను అంతమొందించిన చరిత్ర మోత్కూరుకు ఉండగా, తెలంగాణ మలి దశ ఉద్యమంలో మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజు శ్రీకాంత్‌చారి ఆత్మబలిదానం చేసి తొలి అమరుడయ్యాడు. ఈనేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మోత్కూరులో తెలంగాణ అమరవీరుల స్మారక భవనం నిర్మించి, ఆ భవనం ప్రాంగణంలో తెలంగాణ మలి ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయ సంకల్పించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న ఎమ్మెల్యే సామేలు మోత్కూరులో శ్రీకాంత్‌చారి విగ్రహం, తెలంగాణ అమర వీరుల స్మారక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోవాలి

అడ్డగూడూరు, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను ప్రతీ ఒక్కరు అడ్డుకోవాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య అన్నారు. మంగళవారం అడ్డగూడూరు మండలంలోని గోవిందపురంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అరుల్ సెల్వి, ఉపాధ్యాయులు రీనా శాలిని, సైదయ్య, జ్యోతి, రాణీఫ్, కనకయ్య కీర్తన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్‌గా శంకర్

ఆలేరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆలేరు మండల మంతపురి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్‌నేత కందుల శంకర్ మాదిగ మండల నూతన కన్వీనర్‌గా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, ఎమ్మెస్పీ ఇన్‌చార్జి బీర్రు మహేందర్ ఆయనను కన్వీనర్‌గా నియమించి మంగళవారం నియామకపత్రం అందజేశారు.

పోషణతోపాటు విద్యనూ అందించాలి

మోత్కూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు ఆట, పాటల ద్వారా చదువు నేర్పాలని మోత్కూరు సీడీపీవో జ్యోత్స్న కోరారు. మంగళవారం మోత్కూరు ఐసీడీఎస్ కార్యాలయంలో 'పోషణ్ బీ, పడాయి బీ' కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. బిడ్డకు పోషణ ఎంత అవసరమో, చదువుకూడా అంతే అవసరమన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సిహెచ్.జ్యోతి, యాకపాషాబేగం, షమీమ్ బేగం, మధురమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టు పై నుంచి పడి

గీత కార్మికునికి గాయాలు

రాజాపేట, సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు నర్మెట శివగౌడ్ మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆయనకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కేజీకే సంఘం నేతలు మహేందర్‌గౌడ్, బత్తిని సత్యనారాయణ, గోపగాని యాదగిరిగౌడ్ డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మోత్కూరు మండలం అనాజిపురం మాజీ సర్పంచ్ గోరుపల్లి తిరుపతిరెడ్డి, కొండగడప గ్రామానికి చెందిన రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండ సోమమల్లు తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. మంగళవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనాజిపురంలో తిరుపతిరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరుపతిరెడ్డి కుమారుడు, కోడలు మాజీ జడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొండగడపలో సోమయ్య దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమమల్లును, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, జంగ శ్రీను, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, మునిసిపల్ ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, నాయకులు చౌగోని సత్యంగౌడ్, పొన్నాల వెంకటేశ్వర్లు, పానుగుళ్ల విష్ణుమూర్తి, బయ్యని పిచ్చయ్య, దాసరి తిరుమలేష్, మర్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు తిరుపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ జడ్పీటీసీ శారదసంతోషరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మోత్కూరు పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నాయకులు గుండిగ జోసెఫ్, పేలపూడి సత్యనారాయణ, జిట్ట లక్ష్మయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.





మృతుల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్

ప్రభుత్వ స్థలం కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలో మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫొటో గ్రాఫర్లకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వం ఫొటో గ్రాఫర్ల సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫొటోగ్రాఫర్ల సంక్షేమంకోసం రాష్ట్ర కమిటీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్, జిల్లా నాయకులు రచ్చ వెంకటేష్, చింతల రామకృష్ణ, గద్దేటి పాండు, మండల నాయకులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, మక్తాల కృష్ణ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ, ప్రింటింగ్ షాపుల బంద్

కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీ, ప్రింటింగ్ షాపుల యజమానుల సంఘం పిలుపు మేరకు ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని దుకాణదారులు కోరారు. పట్టణంలో ఫ్లెక్సీ, ప్రింటింగ్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వలందాసు మహేష్, బోయిని పరమేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రామన్నపేట, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కౌన్సిల్ ఫర్ రెవల్యూషన్ సంస్థ సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరక్టర్ అన్నమయ్య అన్నారు. మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు పనులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, బత్తుల గణేష్ పాల్గొన్నారు.

ఓజోన్ పొరను కాపాడుకోవాలి



ఓజోన్ పొరపై అవగాహన కల్పిస్తున్న అనిత

రామన్నపేట, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఓజోన్ పొరను కాపాడుకోవాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగధిపతి ఎం.అనిత అన్నారు. మంగళవారం కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓజోన్ పొర మందం తగ్గితే చర్మ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ జె.చిన్నబాబు, లక్ష్మి, నీలిమ, రత్న మంజుల, సునీత పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రామన్నపేట, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని న్యూ హోప్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎస్.సుధాకర్ అన్నారు. రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటి డ్రగ్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీపాద, కోమలి కృష్ణారెడ్డి, రిసోర్స్ పర్సన్ ధనుంజయ, బాబు జోసెఫ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. వెంకటేశ్వరావు, జె. చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

వలిగొండ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 19న చౌటుప్పల్‌లో నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మొలిగిపాక ఎల్లస్వామి, రాధారపు మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేష్ బీరప్ప, లక్ష్మయ్య, పద్మయ్య, నాగేష్, నర్సింహ, వెంకటేశ్, రాజయ్య, విజయ్‌కుమార్, జంగయ్య, సంజీవ పాల్గొన్నారు.

రూ.6వేలకు పింఛన్ పెంచాలి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగులకు రూ.6000, చేయూత పింఛన్‌దారులకు రూ.4000లు పింఛన్ పెంచుతానని ఇచ్చిన హామీని అమలు చేసేవరకూ పోరాటం ఆగదని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. దివ్యాంగుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయ ముట్టడి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి పింఛన్ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. సీఎం మాట తప్పితే రాష్ట్రంలో 55లక్షల పింఛన్‌దారులకు అన్యాయం చేసినట్లే అన్నారు. అనంతరం ఆర్ఐ మల్లికార్జున్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కోకన్వీనర్ లోడి ధనుంజయ్య, మండల అధ్యక్షుడు సిరిపురం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు యాస వెంకట్‌రెడ్డి, సతీష్, నారాయణ, వెంకటేష్, శ్రీలత, లక్ష్మీ, గౌరమ్మ, రాములు, యాదయ్య, రవి పాల్గొన్నారు.

సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

బీబీనగర్, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపడుతామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీ ఇమ్రాన్ అన్నారు. సెప్టెంబరు 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా మంగళవారం బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమ్మిడి కోదండరాంరెడ్డి విగ్రహం వద్ద, అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, నాయకులు కృష్ణ, నర్సింహ, అంజయ్య, సాయులు, కిష్టయ్య పాల్గొన్నారు.

సుద్దాల హనుమంతుకు నివాళి



సుద్దాల హనుమంతు స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

గుండాల: సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామంలో సుద్దాల హనుమంతు స్మారక స్థూపం వద్ద సీపీఐ నాయకులు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు సుష్మాని హరిశ్చంద్ర మాట్లాడుతూ నేటి యువత ఆదర్శప్రాయంగా ఉండాలంటే రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, జిల్లా మైనార్టీ సీనియర్ నాయకులు శంషొద్దీన్, మండల సభ్యులు సత్యనారాయణ, శ్రీను, కొమురయ్య, స్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భువనగిరి టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొత్త ఎల్‌టీ లైన్ బిగింపు, డీటీఆర్ షిఫ్టింగ్ పనులతో గురువారం భువనగిరిలో విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో టౌన్ ఏఈ సాయికృష్ణ తెలిపారు. వినాయక చౌరస్తానుంచి బాబూ జగ్జీవన్‌రామ్ చౌరస్తా వరకు, మీనా నగర్ తదితర పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

సీఎంఆర్.. 79శాతం పూర్తి

(5వపేజీ తరువాయి)

అందజేశాయి. సీఎంఆర్ తక్కువగా చెల్లించిన మిల్లులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వం విధించిన గడువు కంటే ముందుగా బియ్యం అప్పగించేందుకు సన్నాహాలు వేగవంతం చేశారు.

యాసంగి ధాన్యం 3.76లక్షల మెట్రిక్‌టన్నులు

యాసంగిలో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి సీఎంఆర్ అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగిలో మొత్తం 3,76,385మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికారులు సేకరించారు. ఈ మొత్తాన్ని మిల్లర్లకు అప్పగించగా, అందుకు సంబంధించి 2,54,61 టన్నులు సీఎంఆర్ ఎఫ్‌సీఐకి అప్పగించాల్సి ఉంది. ఇప్పటివరకు 92,069మెట్రిక్ టన్నులు రాగా, 36శాతం మేర ఎఫ్‌సీఐకి తరలించారు. ఈ సీజన్‌లో సీఎంఆర్ పెండింగ్‌లో లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి మిల్లుల్లో స్టాక్‌లో భారీ తేడాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో సీఎంఆర్‌పై జిల్లా స్థాయిలో సమీక్షించి, బకాయి ఉన్న మిల్లుల్లో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దీంతో జిల్లాలో సీఎంఆర్ అప్పగించని మిల్లులకు కేటాయించిన ధాన్యం, ప్రస్తుతం ఉన్న స్టాక్‌ను జిల్లా అధికారులు పరిశీలించనున్నారు.

గడువులోగా సీఎంఆర్ అప్పగించాలి



వానాకాలం సీజన్‌లో సేకరించిన ధాన్యానికి సంబంధించి సీఎంఆర్ అప్పగింతకు ఈ నెల 12వ తేదీ వరకు గడవు ఉండగా, కొంత మంది మిల్లర్లు జాప్యం చేస్తుండటంతో ఎఫ్‌సీఐ నవంబరు 12వరకు గడువును పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత సంవత్సరం వానాకాలానికి చెందిన సీఎంఆర్ బకాయి ఉన్న మిల్లర్లు ఈ గడువులోగా సీఎంఆర్‌ను అప్పగించాలి. లేనిపక్షంలో సంబంధిత మిల్లర్లపై పౌరసరఫరాలశాఖ చట్టపర చర్యలు తీసుకుంటుంది.

- డి.హరికృష్ణ, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



ఆలేరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

ఆలేరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం ఆలేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాం నవాబులు తెలంగాణలో చేసిన అకృత్యాలు, అరాచకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ప్రచురించి నేటి తరానికి వారి ఘనత చాటి చెప్పాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైనిక బలగాల ముట్టడితో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు సెప్టెంబర్ 17న విముక్తి కలిగిందన్నారు. అప్పటికే ఎంతో మంది తెలంగాణ సాయుధ పోరాట వీరులు ప్రాణత్యాగం చేశారన్నారు. అలాంటి మహనుభావుల చరిత్ర బయటకు రాకుండా ఓటు రాజకీయాలకోసం మరుగున పడేశారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం రోజునే ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం కావడం హర్షనీయమన్నారు.కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నందగంగేష్, ప్రధాన కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్, ఎలుగుల వెంకటేష్, జిల్లా మండల పట్టణ నాయకులు కామిటికారి కృష్ణ, వడ్డెమాన్ నరేందర్, సముద్రాల శ్రీనివాస్, సుభాష్, సురేందర్‌రెడ్డి, బడుగు జహంగీర్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 17న నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవంతోపాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజు వేడుకలను విజయవంతం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ కోరారు. పట్టణంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యశాలను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామనగోని శంకర్, దూడల భిక్షంగౌడ్, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె చిరంజీవి, పి.శ్రీధర్‌బాబు, దిండు భాస్కర్, కడారి అయిలయ్య, వి.భానుప్రకాష్, ఊడుగు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించి దేశంలో అంతర్భాగంచేసిన సెప్టెంబరు 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు జి.కాశీనాథ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ వి.లావణ్యకు వినతిపత్రం అందజేశారు.